పత్రికాప్రకటన                                                    కాకినాడ, నవంబర్ 20, 2018.

## భారత హాకీ క్రీడా ప్రతిభను ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలపాలి.

## ఆల్ ఇండియా మహిళా గోల్డ్ కప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ సభలో కలక్టర్ కార్తికేయ మిశ్రా.

ప్రపంచ క్రీడా రంగంలో భారత హాకీ ప్రతిభను అగ్రగామిలో నిలిపేందుకు హాకీ క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారంనాడు కాకినాడ జిల్లా క్రీడా ప్రాంగణంలో ఆరు రోజుల పాటు జరిగే మేజర్ ధ్యాన్ చంద్ ఆల్ ఇండియా ఇన్విటేషన్ మహిళల గోల్డ్కప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ సభలో కలక్టరు మాట్లాడుతూ హాకీ క్రీడలో భారత దేశానికి ప్రపంచ స్థాయిలో సముచిత స్థానం వుందని, ఈ కీర్తిని నిలబెడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను చూపాలని సూచించారు. మహిళలు క్రీడాకారులుగా రాణించవలసిన అవసరం ఉందని, ఈ  విధంగా హాకీ పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన మహిళలను కలక్టరు అభినందించారు. జాతీయ స్థాయిలో యూకో బ్యాంక్ నుండి మహిళా హాకీ టీమ్ ఈ పోటీల్లో పాల్గొంటుందని, అదే విధంగా జిల్లాలోని ఓఎన్జిసి , హెచ్పిసిఎల్ కంపెనీలు మహిళా క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. కాకినాడలో హాకీ క్రీడల నిర్వహణ కోసం ఆధునాతన యాస్ట్రోటర్ఫ్ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఫ్లడ్ లైట్స్ సౌకర్యంతో వచ్చే సంవత్సరం నాటికి ఈ క్రీడా ప్రాంగణం సిద్ధం అవుతుందని కలక్టరు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో స్టేడియం నిర్మాణానికి చర్యలు చేపడుతుందన్నారు. దేశం గర్వ పడేలా హాకీ క్రీడాకారుణులు తమ క్రీడల ద్వారా దేశ కీర్తి ప్రతిష్టలు పెంచాలన్నారు. కాకినాడ మేయర్ సుంకర పావని మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా కాకినాడ క్రీడల హబ్గా మారనున్నదన్నారు. మహిళా క్రీడా కారుణులు పట్టుదలతో క్రీడల్లో రాణించాలని అన్నారు. రాష్ట్ర హాకీ డైరెక్టర్ యమ్.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాకినాడ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో హాకీ క్రీడల నిర్వహణకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా హాకీ ఇండియా జెండాను కలక్టర్ కార్తికేయ మిశ్రా, హాకీ ఆంధ్రప్రదేశ్ జెండాను వనమాడి వెంకటేశ్వరరావు, కోస్టల్ క్లబ్ జెండాను మేయర్ సుంకరపావని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి హాజరైన క్రీడాకారుణుల నుండి క్రీడా వందనాన్ని స్వీకరించారు. క్రీడా ప్రారంభోత్సవ సూచనగా బెలూన్లను గాలిలోకి వదిలారు.

ఈ సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ కె.సత్తిబాబు, ఒలింపిక్ సంఘం అధ్యక్షులు చుండ్రు గోవిందరాజు, సెక్రటరీ కె.పద్మనాభం, హాకీ ప్రెసిడెంట్ డి.జయంత్ కుమార్, కోఆర్డినేటర్ రవిరాజు, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, రంగరాయ మెడికల్ కాలేజి పిడి డా॥ స్వర్గన్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రవిచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )